

వినాయకనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మర్రి మమతా రెడ్డి

అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి

నేరేడ్‌మెట్, నవంబర్ 14: బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తేనే రాష్ట్ర మంతా అభివృద్ధి జరుగుతుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతా రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీదేవి హన్మంతరావు అన్నారు. మంగళవారం వినాయకనగర్, నేరేడ్‌మెట్ డివిజన్‌లలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రతి ఓటరుకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరువు, కాటకాలు, కష్టాలు తప్ప ఏమీ ఒరగలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాలకు మంచిరోజులు వచ్చాయని తెలిపారు. కాంగ్రెస్ బీజేపీలు పూటకోమాట చెపుతూ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని వారి మాటలు నమ్మితే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ కటికనేని శ్రీదేవి హన్మంతరావు సైనిక్‌నగర్, దేవినగర్‌లో ఇంటింటికి మ్యానిఫెస్టోలను పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దార శ్రీనివాస్ రెడ్డి, శంకర్‌రావు, శ్రీనివాస్, శర్మ, నాయకులు పాల్గొన్నారు.

దేవినగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ కటికనేని శ్రీదేవి హన్మంతరావు

సైనిక్‌నగర్‌లో మ్యానిఫెస్టోను పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న నాయకులు

బీఆర్ఎస్‌లోకి మహిళా మోర్చా అధ్యక్షురాలు

నేరేడ్‌మెట్, నవంబర్ 14: బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు వరలక్ష్మి మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఇన్‌చార్జి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి బీఆర్ఎస్ కండువాకప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నామని వరలక్ష్మి అన్నారు. పార్టీ పట్ల ప్రజలు మంచి విశ్వాసం ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. బాబురావు, యామిని, శంకర్‌రావు పాల్గొన్నారు.

బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు వరలక్ష్మికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

కాంగ్రెస్ నేత బోనగిరి సురేశ్‌యాదవ్ బీఆర్ఎస్‌లో చేరగా.. గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

బీజేపీ నేత మణిరత్నం బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు
- కలిసికట్టుగా బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం..
- ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నేరేడ్‌మెట్, నవంబర్ 14: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గౌతంనగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోనగిరి సురేశ్‌యాదవ్, యాప్రాల్ కల్వరిలైన్‌లో బీజేపీ సీనియర్ నాయకులు మణిరత్నంలు మంగళవారం మేకల రాముయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరి అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. ప్రచారంలో ఏ కాలనీ, ఏ డివిజన్ వెళ్లినా భారీ స్పందన వస్తుందన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. గత ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో లేని పథకాలను కేసీఆర్ ప్రవేశపెట్టి అన్ని వర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా చర్యలు తీసుకున్నారన్నారని గుర్తు చేశారు. ప్రత్యేక చొరవతో మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రజలు కారుగుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ మీన, మాజీ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, శ్రీనివాస్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్, జీకే హన్మంతరావు, ఉపేందర్ రెడ్డి, నర్సింహయాదవ్, నాయకులు మెహర్‌బాబు, సిద్ధిరాములు, మల్లేశ్‌యాదవ్, బాజీ పాల్గొన్నారు.

పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

మల్కాజిగిరి, నవంబర్ 14: బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నాగప్ప బీఆర్ఎస్‌లో చేరగా.. అతనికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మచ్చ బొల్లారం, వినాయక్‌నగర్, వెంకటాపురం, గౌతంనగర్, అల్వాల్ డివిజన్‌లలో ఆయన పాదయాత్రచేస్తూ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, టీడీపీ పార్టీలు ప్రజల సంక్షేమాన్ని మరిచాయని, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఇంటింటికి ప్రచారానికి మంచి స్పందన ఉందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మర్రి మమతరెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మీనాఉపేందర్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, ఉపేందర్‌రెడ్డి, అమీనుద్దీన్, జేఏసీ వెంకన్న, అనిల్‌కిశోర్, భాగ్యనందరావు, డోలీ రమేశ్, పుదారి రాజేష్‌కన్న, చికెన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, అరుంధతి, అరుణ, వసుంధర , తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి కాంగ్రెస్ కార్యదర్శి నాగప్పను బీఆర్ఎస్‌లోకి కండువాకప్పి ఆహ్వానిస్తున్న అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరిలో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి తిలకం దిద్దుతున్న నాయకురాలు

వినాయక్‌నగర్ బస్తీలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న జేఏసీ వెంకన్న

వెంకటాపురం డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మర్రి మమతారెడ్డి

మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు తథ్యం

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 14: మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు తథ్యమని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. మంగళవారం అల్వాల్, వెంకటాపురం, మచ్చ బొల్లారం డివిజన్‌లలో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ.. సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీని వాస్ రెడ్డి, సబితాకిశోర్, నేతలు చింతల శ్రీనివాస్ రెడ్డి, అనిల్‌కిశోర్, డోలీ రమేశ్, శ్రీనివాస్‌గౌడ్, పరమేశ్, నేమురి శ్రీధర్ గౌడ్, పుదారి రాజేష్‌కన్న, వసుంధర, తదితరులు పాల్గొన్నారు.

మచ్చ బొల్లారం డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

BEFORE THE HON'BLE ARBITRATOR SRI.JUSTICE A. RAJASEKHAR REDDY GARU, HYDERABAD.

Arbitration Application No.5 Of 2023

BETWEEN

E.Chandrasekhar Goud ....Petitioner

AND

Mandala Anjaneyulu & others. ..Respondents

To 1. Mandala Sagar S/o M. Anjaneyulu, 2. Mandala Swaroopa Rani W/o M. Anjaneyulu, 3. Smt, Swapna Devi @ AlwalSwapna Devi W/o AlwalSrikanthGoud-D/o. late Mandala Anjaneyulu, No.1 to 3 are R/o H. No.5-1-208/2, Shanti Nagar, Yapral, Alwal Mandal, Medchal-Malkajgiri District 500 087. 4. Smt. M. Chandramma W/o late M. Pratap Lingam, 5.Smt. KhambhamRajani D/o late M. Pratap Lingam W/o K.V. VenugopalRao, R/o 6-1-435/92/D, 1st floor, 12. New CIB Quarters, Khairatabad, Hyderabad.6. M.P. Madhusudhan s/o late M. Pratap Lingam, 7. Smt. Mandala Laxmidevi w/o late late Mandala ChinnaNarsimlu, 8.Ms. Mandala Sreelatha D/o late Mandala ChinnaNarsimlu w/o SurviRaghunandanGoud. 9. Mandala Kishore S/o late Mandala ChinnaNarsimlu,10. Mandala SrinivasGoud S/o late M. Babaiah, 11. Mandala Pradeep Kumar S/o M. SrinviasGoud, (R.4, 6, 7 to 11 are R/o. H No:5-1-208/2, Shanti Nagar, Yapral, Alwal Mandal, Medchal-Malkajgiri District – 500087) 12.Smt. Mancha Lavanya @ Mandala Vimala D/o late M. ChinnaVenkaiah W/o M Ramulu, R/o C-13, NIRD Campus,, NIRD, Rajendranagar, R.R. District 13. Smt. KolipacaGouthami @ Mandala Shoba Rani D/o late M. ChinnaVenkaiah& W/o K. Sridhar, R/o H.No.1-3-19/158, Vampuguda, Kapra, Medchal-Malkajgiri district. 14. Smt. Rachoti Uma Devi @ Mandala Uma Devi D/o late M. Rajalingam W/o R. Yadagiri, 15. Smt. MaragowniManjula W/o M. Anjaneyulu, R/o H.No.5-11-291, Venkateshwara Nagar, Moula-Ali, Malkajgiri Mandal, Medchal-Malkajgiri district. 16.Smt. M. Shoba Rani W/o M. Gopala Krishna, R/o H.No.5-5-74, KindhiBasthi, JJ. Nagar Post. Yapral, Alwal Mandal, Medchal-Malkajgiri District. 17. MohdJameel Ur Rahman Khan S/o MohdInayath Ur Rahman Khan, R/o H.No.8-1-523/181 and 182,Brindavan Colony, Tolichowki, Hyderabad-500008. 18. M. Sadiq Ali Baig S/o M. Saheb Ali Baig, R/o H.No.5-4-92, Jalal Bagh, Sanga Reddy District. (Res. Nos.4 to 6, 11 to 13, 15, 17 to 20, 26, 28 to 20, 36, 39 & 45)

Please take notice that the above Arbitration Application No.5/2023 before the Hon'ble Arbitrator was filed to resolve the dispute with regard to the property admeasuring an extent of Ac.10.18 gts in Sy.No.247, 250 to 254 of Yapral Village, Alwal Mandal, Medchal Malkajgiri District. As the notices sent to above respondents was returned unsered, the Hon'ble Arbitrator permitted to take out notice by way of substitute service and posted the matter on 03.12.2023 at 11.00 AM i.e., at Sri.Justice A.Rajasekhar Reddy, (Retd), Plot NO.22-A, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad for your appearance. On that day you may appear before this Hon'ble Court on 03.12.2023 at 11.00 AM either in person or through an advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
S.V.RAMANA, K.RAVI KUMAR
ADVOCATES
399/3RT, SR NAGAR
SR NAGAR, HYDERABAD-38
Cell No. 9573276677